









Share Tweet 0 Share 0 Like 0

# 'ఉత్తరాఖండ్ వరద బాధితులను ఆదుకుందాం'

June 26, 2013

అమెరికా, జూన్ 26 : ఎన్నడూ కనీవినీ ఎరుగని విపత్తు ఇది. ఉత్తరాఖండ్ లో జల ప్రళయం వెయ్యి మందినిపైగా పొట్టనబెట్టుకుంది. బద్రీనాథ్, కేదారీనాథ్ లకు దారులు కొట్టుకుపోయాయి. వంతెనలు కూలిపోయాయి. కేదార్ నాథ్ శవాల గుట్టగా మారిపోయింది. కొండల మీద నుంచి ప్రవాహించిన గంగ వేలమంది ప్రాణాలను తనలో కలిపేసుకుంది. ఇంకా కేదార్నాథ్, బదరీనాథ్ క్షేత్రాల్లో వేల మంది సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

ఇంతటి విపత్కర పరిస్థితుల్లో వరద బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్క భారతీయుడిపైన ఉంది. అందుకే అమెరికాలో గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ వరదబాధితులను ఆదుకునేందుకు నేను సైతమంటూ ముందుకొచ్చింది. ఈ సత్కార్యంలో ప్రవాస భారతీయులందరూ భాగస్వాములు కావాలని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) పిలుపునిస్తోంది. మానవత్వంతో స్పందించి, వరద బాధితుల సహాయ కార్యక్రమాలకు మనవంతు సాయం అందించేందుకు విరాళాలు అందించాలని కోరుతోంది. గ్లోబల్ హిందు హరిటేజ్ ఫౌండేషన్ కు వచ్చే విరాళాలు విశ్వ హిందు పరిషత్ వీహెచ్ పీ ద్వారా బాధితులకు అందచేస్తారు.
సహాయ కార్యక్రమాల కోసం వెచ్చిస్తారు, ఎవరు చేయగలిగినంత సాయం వారు చేసి, సాటి భారతీయులను ఆదుకోవాలని జీహెచ్ హెచ్ ఫౌండేషన్ అకాంక్షిస్తోంది. మీరిచ్చే విరాళాలకు పన్ను మినహాయింపు కూడా లభిస్తుంది. మీ విరాళాలను
VHP of America P.O. Box 441505, Houston, TX 77244-1505 అడ్రస్ కి చెక్ రూపంలో పంపవచ్చు.
క్రెడిట్ కార్డుతో విరాళాలు ఇచ్చేందుకు ఈ కింద లింక్ క్లిక్ చేయండి.
http://ess.vhp-america.org/dms/contribute.php?dicds=37
నాట్స్ హెల్ప్ లైన్ ద్వారా కూడా విరాళాలు పంపదలచినవారు ఈ కింద లింక్ క్లిక్ చేసి 'భారతదేశ వరద సహాయ విపత్తు నిధి' అనే క్లాజ్ ద్వారా పంపండి.
https://www.natsworld.org/donate.php?cid=1 లేదా మీ చెక్కు ను 'నాట్స్' పేర వ్రాసి ఈ క్రింది అడ్రస్ కు మెయిల్ చేయవచ్చు
Or
207 Skyline Dr Keene, NH 03431
అన్ని విరాళాలకు పన్ను ,మినహాయింపు. నాట్స్ కు , ఇంటర్నల్ రెవిన్యూ కోడ్ సెక్షన్ 501 (సి) (3) కింద ఫెడరల్ ఆదాయ పన్ను నుండి మినహాయింపు ఉంది.




Add a comment...
Comment using...
Facebook social plugin

## RELATED NEWS

- 'ఉత్తరాఖండ్ వరద బాధితులను ఆదుకుందాం'
- లండన్‌లో "విశాలాంధ్ర మహా రభస" పుస్తక ఆవిష్కరణ
- అమెరికా తెలుగు సంబరాలలో నాట్స్ సాహిత్య సౌరభం
- ఎన్ఆర్ఐలు రాజకీయాలలోకి రావాలి : టీడీపీ ఎంపీ మోదుగుల
- నాట్స్ సాహిత్య పోటీల విజేతలు వీరే

More Articles...

## HEADLINES

- జగన్ వల్లనే తెలంగాణ ఇబ్బందులు : టీజీ
- 'వారం, పది రోజుల్లో తేల్చేస్తామని రెచ్చగొడుతున్నారు'
- రాష్ట్రం విభజిస్తే రాజీనామా : రాయపాటి
- పంచాయితీ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- ఆర్టీసీ సమ్మె నివారణకు ప్రభుత్వం చర్యలు

More Articles...



© 2013 AndhraJyothy. All rights reserved.

Powered By dexter labs

**Basic Links**

Home
e-Paper
About Us
Contact Us
Advertisement Tariff
Featured Articles
Sitemap

**Category Links**

Business
Chintana
Cinema News
Diksoochi
Editorial
Headlines
International News
National News
Pravasa
Photo Gallery
Sports News
State News
Sakala
Vividha

**ElseWhere**

Facebook
Twitter
YouTube